క్లుప్తంగా

ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

కోదాడరూరల్ : నవోదయ విద్యాలయాల్లో 9, 10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి కోదాడలో శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని బాలుర, బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు సీసీరెడ్డి పాఠశాలల సెంటర్‌లలో పరీక్ష నిర్వహించారు. బాలుర పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను 181 మంది, బాలికల పాఠశాలలో 240 మందికి 182, సీసీరెడ్డి సెంటర్‌లో 274 మందికి గాను 216 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ తెలిపారు.

కనుల పండువగా హనుమంతుడి ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయ 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామ పుర వీధుల్లో హనుమంతుడి ఊరేగింపును మహిళా భక్త సమాజం ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. దాతలు బహూకరించినరథంపై ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఊరేగింపు జరిపారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య, ఆంజనేయశర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా 'రాయపూడి'



నియామకపత్రం అందుకుంటున్న రాయపూడి వెంకటనారాయణ

కోదాడ రూరల్: ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ నియామకమయ్యారు. శనివారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, వంగవీటి శ్రీనివాసరావు, పందిరి సత్యనారాయణ ఉన్నారు.

హస్తకళా నైపుణ్యంపై విద్యార్థులకు అవగాహన

మఠంపల్లి : విద్యార్థులు పైసా ఖర్చు లేకుండా వివిధ రకాల వస్తువులను హస్తకళా నైపుణ్యంతో తయారు చేసుకోవచ్చని మఠంపల్లికి చెందిన హస్తకళా నైపుణ్య విద్య కళాకారిణి కుమారి త్రివేణి అన్నారు. శనివారం మండలంలోని అల్లీపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హస్తకళా నైపుణ్యంపై ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. ఉపాధ్యాయులు లూర్దు మారెడ్డి, సైదులు, అశోక్, హరిప్రసాద్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్య.. పునాదిలాంటిది



ప్రీ స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

పాలకవీడు : పూర్వ విద్య చిన్నారులకు పునాదిలాంటిదని ఎంఈఓ కాటయ్య అన్నారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా శనివారం మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, శేఖర్, ఉపాధ్యాయులు మాధవి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పనులు లేక ఇబ్బందుల్లో భవన నిర్మాణ కార్మికులు

గరిడేపల్లి : మండలంలో ఇసుక లభించక నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని, దీంతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో కార్మికులు ఉపేందర్, నరహరి, వెంకన్న, నాగరాజు, వెంకటేశ్వర్లు, గోపి, సైదా హుస్సేన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మునగాల : ప్రతిఒక్కరూ విధిగా ఇంటిపన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మండల పంచాయతీ అధికారి దార శ్రీనివాస్ కోరారు. శనివారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో సిబ్బంది చేపట్టిన పన్నుల వసూళ్లను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఇంటి పన్నులు చెల్లించిన వారు విధిగా రశీదు పొందాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజేష్, సిబ్బంది ఉన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వేళాయే

- శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ముస్తాబు
- నేటి నుంచి వేడుకలు ప్రారంభం
- 12న స్వామివారి కల్యాణం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో గల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం నుంచి ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. కాగా, సుమారు 450 ఏళ్ల క్రితం స్వయంభూగా వెలసిన ఈ ఆలయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర ద్వార ముఖం కలిగిన ఏకైన దేవాలయంగా పేరొందింది. ప్రతియేటా మాఘశుద్ధ దశమి నుంచి బహుళపాడ్యమి వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం, ఇందులో భాగంగా పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.



ముస్తాబైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

బ్రహ్మోత్సవాలు ఇలా..

బరాఖత్‌గూడెంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ తేదీన పరమపదోత్సవం, 10న ఉదయం సూత్తందాదిచాత్మర,రాత్రి అంకురార్పణం, 11వ తేదీన ఉదయం హోమాలు ప్రారంభం, ధ్వజారోహణం, 12 ఉదయం స్వామివారి అభిషేకం, కోనేరులో వరహాస్వామివారి దివ్య దర్శనం, రాత్రి 11 గంటలకు స్వామి వారి కల్యాణం, 13న గరుడ వాహన సేవ, మధ్యాహ్నం మహాపూర్ణాహుతి, చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఏర్పాట్లు పూర్తి చేశాం



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలి.

– పోలిశెట్టి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు, బరాఖత్‌గూడెం

ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ



సీతారాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్ల : ఇటీవల మృతి చెందిన నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి కుటుంబాన్ని శనివారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి పరామర్శించారు. ఈ సందర్భంగా సీతారాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, పేదలకు సీతారాంరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ వైస్ చైర్మన్ అలక సరిత, నాయకులు కొణతం సీతారాంరెడ్డి, ఆదిరెడ్డి, పాండునాయక్, జితేందర్‌రెడ్డి, మచ్చ శ్రీను తదితరులు ఉన్నారు.

అధ్యయనోత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక (తొళక్కం) పూజలు నిర్వహించారు. అనంతరం ద్రవిడ వేదపారాయణం, పల్లకీసేవ తదుపరి మంత్రపుష్ప నీరాజనం, తీర్థప్రసాదాల వినియోగం గావించారు. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, పూజరులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఆలయ ఈఓ, పూజారులు, భక్తులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మునగాల : మండలంలోని నర్సింహులగూడెంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పలువురు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు పచ్చిపాల శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.అరవింద్, వి.బాలు, పాఠశాల చైర్మన్ పూలమ్మ పాల్గొన్నారు.



స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాఠశాలకు వితరణ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దాత, హెచ్‌ఎం

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన తిపిరిశెట్టి దీపక్ జ్ఞాపకార్థం ఆయన తండ్రి వెంకటరమణ స్టడీ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌జీ శివకుమారీతో కలిసి అందజేశారు. అదేవిధంగా రూ. 15 వేలు విలువ గల నాలుగు టేబుల్స్‌ను ఆయన పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వైల్ ఎల్ఎస్‌స్వామి, రామాంజలి దేవి, చందా రాములు, డి.వెంకట్‌రెడ్డి, ఎస్.అరుంధతి, కె.వెంకన్న, కదిరి బ్రహ్మరెడ్డి, తిపిరిశెట్టి సురేష్, దీపక్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ



వేడుకకు హాజరైన భక్తజనం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ పంచాయతీ పరిధిలో పునర్నిర్మించిన గురప్పస్వామి ఆలయంలో శనివారం విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెంకటనారాయణశర్మ, సత్యనారాయణశర్మ, కిశోర్‌శర్మ బృందం ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పురోహితులు వారణాసి సత్యనారాయణశర్మ, రాజేంద్రప్రసాద్‌శర్మలు వేతమంత్రాలతో గురప్పస్వామితో పాటు లింగమంతుల స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, భక్తులు పాల్గొన్నారు.

ట్రంప్ దిష్టిబొమ్మ దహనం



ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు

నేరేడుచర్ల : అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పట్ల ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా శనివారం నేరేడుచర్లలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మాట్లాడారు. భారతీయుల కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి విమానంలో భారత్‌కు పంపడం అవమానకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసా కరుణాకర్, వాస పల్లయ్య, చందనబోయిన లక్ష్మి, సయ్యద్ రేష్మా, వినయ్, విజయ్, రజాక్, సయ్యద్, సైదులు, శ్యామల నాగేందర్, మౌలాంబి, జానీ బేగం తదితరులు ఉన్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు



పూజలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్‌రూరల్ : భీష్మ ఏకాదశి సందర్భంగా మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయ స్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, నాగవల్లీ దళాలతో సహస్ర నామార్చన, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శత నామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ చలపతి, అర్చకులు అలహరి నర్సింహాచార్యులు, ముడుంబై అన్వేష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అన్నదాన వితరణ అభినందనీయం

మునగాల : అనాథ వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేయడం అభినందనీయమని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్, హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన జాస్తి బంగారులక్ష్మి పుట్టినరోజు సందర్భంగా శనివారం మునగాల మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. అదేవిధంగా కోదాడ మండలం రామాపురం గ్రామానికి చెందిన ఆకుమర్తి దొరబాబు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనాథ ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, నిర్వాహకురాలు వాచేపల్లి జ్యోతి, యలమంచలి శ్రీనివాసరావు, చెర్వుపల్లి లింగయ్య, శంకర్‌రావు, సుందర్, ఉపేందర్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సత్యనారాయణ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గరిడేపల్లి: మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన మాదాసు జనార్దన్ బైక్‌పై గరిడేపల్లి వైపు వస్తుండగా.. రాయినిగూడెం గ్రామంలో డివైడర్‌ను ఢీకొని కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ప్రకృతి వ్యవసాయం చేయాలి

చిలుకూరు : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని వ్యవసాయ, సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. చిలుకూరు మండలం బేతవోలు, సీతారాంపురం, నారాయణపురం, శీత్లతండా, దూద్యాతండా, జానకీనగర్ తండాల్లో శనివారం ఆయన నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో మాట్లాడారు. నేల ఆరోగ్యంగా ఉండాలంటే జీవామృతం, ఘన జీవామృతం వాడాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బీజేపీ విజయంపై సంబరాలు

కోదాడ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కోదాడలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రంగా థియేటర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశం మొత్తం మోదీకి అండగా నిలువబోతుందని అనడానికి ఢిల్లీ ఎన్నికల్లో విజయమే నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోదాడ పట్టణ అధ్యక్షుడు గోదేశి లక్ష్మణ్, బొలిశెట్టి కృష్ణయ్య, యాదా రమేష్, అక్కిరాజు యశ్వంత్, సాతులూరి హనుమంతరావు, మునగాల శ్రీనివాస్, చిలుకూరు శ్రీనివాస్, కిరణ్, సురేష్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో స్వీట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



హుజూర్‌నగర్‌లో బాణాసంచా కాల్చుతున్న బీజేపీ నాయకులు

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నాయకులు చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి బాటసారి, బాలకృష్ణ, అనంత గురువయ్య, నాగ సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు సాధించడంతో శనివారం మునగాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వీరబాబు, గ్రామ శాఖల అధ్యక్షులు డి.సత్యం, టి.లక్ష్మయ్య, డి.మధు, ఎం.నాగేశ్వరరావు, కె.సత్యనారాయణరెడ్డి, బి.గోపి, జి.నాగార్జున, డి.పవన్, మేడం ఉపేందర్, ఎం.సైదులు, ఎం.రాజు, ఉపేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పట్ల శనివారం నడిగూడెంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బందారు వీరబాబు, మండల మాజీ అధ్యక్షుడు రొండ్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు కళ్యాణ్, భిక్షంరెడ్డి, వెంకటేశ్వరరావు, గోపిరెడ్డి, రవి, రాముడు, మహేష్, గోపాలకృష్ణ, రవి, లక్ష్మి, లక్ష్మీకాంత్‌గౌడ్, గురుస్వామి, వీరబాబు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని ఊడ్చేసిన ఢిల్లీ ప్రజలు

హుజూర్‌నగర్ : ఢిల్లీలో అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు చీపిరి కట్టతో పూర్తిగా ఊడ్చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు గంగసాని నారప రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు ఇంటి రవి అన్నారు. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించిన సందర్భంగా హుజూర్‌నగర్‌లో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అడ్డరోడ్డులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ మాజీ అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, నాయకులు డి.రామరాజు, కె.నాగరాజు, విజయ్, మురళి, జి.గోపి, ఉపేందర్, నరేష్, హరీష్ పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం నేరేడుచర్లలో బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఉరిమళ్ల రామ్మూర్తి, తాళ్ల నరేందర్‌రెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, అంబటి నాగేశ్వర్‌రావు, జూలూరి అశోక్, నర్రినాయక్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మధు, రమేష్‌నాయుడు, శ్రీను, శంకర్‌రెడ్డి, నాగయ్య, కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి, ఉదయ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని బీజేపీ మండల అధ్యక్షుడు పత్తిపాటి విజయ్ అన్నారు. శనివారం ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ చింతలపాలెం మండలం దొండపాడులో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాల గోపి, తమ్మిశెట్టి ప్రదీప్, తమ్మిశెట్టి సాగర్, బండారు సాయి, నాగరాజు, రాజా, నాగార్జున, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్, ఉత్తమ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భార్గవ సైదులు, నాయకులు రామకృష్ణ, అజయ్, శ్రీను, ప్రవీణ్, సైదులు, పాండునాయక్, గోపాల్, భాస్కర్, మహేష్, వీరబాబు, వెంకన్న, వెంకటేష్, కరుణాకర్, నరేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే టోల్ వసూలు చేయాలి

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి టోల్ గేట్ వద్ద పాత పద్ధతిలోనే ఫీజు వసూలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన ఏఐవైఎఫ్ పట్టణ, మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు కూడా అదే నిబంధనలు అమలు చేయాలన్నారు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు కొమర్రాజు వెంకట్, పట్టణ అధ్యక్షులు భరత్, వివేక్, జయంత్, తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని బంజారా భవన్‌లో ఈనెల 15న నిర్వహించబోయే భోగ్ బండార్, సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగు నాయక్ కోరారు. శనివారం పట్టణంలో జయంతి ఉత్సవాల పోస్టర్‌ను.. కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి బాబు, గెల్లి రవి, తన్నీరు మల్లికార్జున్‌తో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు డి.శివ, యోహాన్, సైదా, దశరథ, చింటూ, సంతోష్, రమేష్, నాగరాజు, రాము, నరసింహ, అనీల్, మాంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేద్దాం

కోదాడరూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్.. ప్రజా వ్యతిరేకంగా, కార్పొరేటర్లకు మేలు చేసే విధంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టగణుపుల ముత్యాలు, కుక్కడపు నళిని, దాసరి శ్రీను, మరియన్న ఉన్నారు.



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ములకలపల్లి రాములు

అదానీ, అంబానీకి అనుకూలంగా బడ్జెట్

మఠంపల్లి : కేంద్ర బడ్జెట్‌పై నిరసన తెలిపేందుకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఈనెల 10న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్ కోరారు. శనివారం మఠంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల రూపాయల నిధులు అవసరమని కానీ బడ్జెట్‌లో కేవలం రూ.86 కోట్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ అదానీ, అంబానీలకు అనుకూలంగా.. పేదలు, కూలీ లు, కార్మికులకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు.

సంక్షిప్త సమాచారం

ఆస్పత్రిలో పులిహోర పంపిణీ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన వరగాని రాములమ్మ వర్ధంతిని పురస్కరించుకుని కుమారుడు వరగాని శ్రీనివాసరావు, కోడలు మంజుల శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పేదలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రవికుమార్ ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో శిశువులకు జుబ్బాలు, కుల్లాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వాసవీ, వనితా లెజెండ్ క్లబ్ కార్యవర్గం కె.పాపారావు, వి.కొండలు, వి.వెంకటేశ్వర్లు, రామ్ నరేష్, పి.వెంకటేశ్వర్లు, దయాకర్, హరీష్, కొండల్‌రావు, పురుషోత్తం, శ్రీనివాస్, ప్రవీణ్, నరసింహారావు, నవీన్, శ్రీనివాసరావు, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని దద్దనాల చెరువు, మల్లన్ననగర్, టీచర్స్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, సీతారాం నగర్, మిర్యాలగూడ రోడ్, సాయిబాబా థియేటర్ రోడ్డు, సుందరయ్యనగర్, రామస్వామి గుట్ట, మాధవరాయినిగూడెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు: చిలుకూరుతో పాటు బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చిలుకూరు, నారాయణపురం, బేతవోలు, జెర్రిపోతులగూడెం, పోలేనిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోదాడ పట్టణంలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని అవుట్‌డోర్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ, టౌన్–2, 4 ఫీడర్‌లో విద్యుత్ వైర్ల కింద గల చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఆదివారం పలు ప్రాంతాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నరసింహనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని భవానీనగర్, శ్రీరంగాపురం, నయానగర్, విజయవాడ రోడ్డు, గణేష్‌నగర్, గోపిరెడ్డినగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఏఎస్‌ఐకి సన్మానం

కోదాడరూరల్ : కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కయ్యూం ఇటీవల ఏఎస్‌ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శనివారం పోలీస్ స్టేషన్‌లో టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. పొలంపల్లి శ్రీను, సిద్దెల రాంబాబు, చీమ శ్రీను, పంది ఏసు, హుస్సేన్, శ్రీను, సైదులు, వెంకటనారాయణ ఉన్నారు.

ఎన్నికల్లో బీసీ యువత ముందుండాలి

మునగాల : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ యువత ముందుండాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మునగాలలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, అందుకు ఎన్నికల్లో పోటీలో నిలబడాలన్నారు.

డీవైఎఫ్‌ఐ నాయకుడి మృతికి సంతాపం

నడిగూడెం: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన డీవైఎఫ్ఐ సీనియర్ నాయకుడు షేక్.సైదాహుస్సేన్ (40) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సైదాహుస్సేన్ మృతదేహానికి డీవైఎఫ్ఐ కోదాడ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, నాగమణి, నాగుల్‌మీరా సందర్శించి పూల మాలలు వేసి, నివాళులర్పించి సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించారు.